తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

నీటి సమస్యపై జలమండలి అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి

మల్లాపూర్, ఏప్రిల్ 8 : వేసవి కాలం సందర్భంగా డివిజన్ పరిధిలోని కాలనీల్లో నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి జల మండలి అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మల్లాపూర్ వార్డు కార్యాలయంలో జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్ , వాటర్ లైన్మెన్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని, పలు కాలనీలు, బస్తీల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. లో ప్రెషర్ లేకుండా నీటిని విడుదల చేయాలని సూచించారు. పలు కాలనీల్లో సక్రమంగా నీటిని సకాలంలో విడుదల చేస్తలేరని తమ దృష్టికి వచ్చిందని, వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. డివిజన్‌కు పైనుంచి వాటర్ ఎక్కువగా విడుదల చేసేందుకు ఉన్నతాధికారులతో మాట్లాడుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్, వాటర్ లైన్మెన్లు తదితరులు పాల్గొన్నారు.

సీవరేజీ పనుల్లో నాణ్యత పాటించాలి

ఇందిరానగర్‌లో సీవరేజీ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి.

రామంతాపూర్ ఏప్రిల్ 8 : రామంతాపూర్ ఇందిరానగర్‌లోని రూ.88 లక్షలతో చేపట్టిన సీవరేజీ పనులను రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు మంగళవారం పరిశీలించారు. పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో బండారు వెంకట్రావు, మేనేజర్ రవీందర్, వాటర్ వర్క్స్ సూపర్ వైజర్ కిషన్, బీజేపీ నాయకులు నాగేశ్, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పోచారం,ఏప్రిల్8: రాజీవ్ యువశక్తి పథకానికి మున్సిపాలిటీలోని నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని పోచారం మున్సిపాలిటీ మేనేజర్ అశోక్ సూచించారు. ఈనెల 14వరకు ఈ దరఖాస్తులను స్వీకరిస్తారని తెలిపారు. నిరుద్యోగులు తమకు సంబంధించిన విద్యార్హత, కులం,రేషన్‌కార్డు లేక, ఆధాయం,పాస్ ఫొటోలతో కూడిన దరఖాస్తును స్వీకరిసామ్తమని పేర్కొన్నారు. దరఖాస్తులను మున్సిపాలిటీ కార్యాలయం,మీసేవ కేంద్రంలో ధరఖాస్తు చేసుకోవచ్చినని మేనేజర్ అశోక్ వివరించారు.

హిందూ శ్మశాన వాటిక సమస్యను పరిష్కరిస్తాం

మచ్చ బొల్లారంలోని హిందూశ్మశానవాటిలోని డంపు యార్డును పరిశీలించి మహిళలతో మాట్లాడుతున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

మల్కాజిగిరి ఏప్రిల్ 8: హిందూ శ్మశాన వాటిక సమస్యను పరిష్కరిస్తామని హైడ్రా కమిషనర్ రంగ నాథ్ అన్నారు. మంగళవారం మచ్చ బొల్లారంలోని హిందూ శ్మశాన వాటిక వద్ద ఉన్న డంప్ యార్డును పరిశీలించి స్థానికులతో హైడ్రా కమిషనర్ మాట్లాడారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ మాట్లాడుతూ మచ్చ బొల్లారంలోని హిందూ శ్మశాన వాటికలో రాంకీ సంస్థ డంప్‌యార్డును నిర్వహిస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయని అన్నారు. ఇటీవల శ్మశాన వాటికను డంపింగ్ యార్డుగా మారుస్తున్నారని, పలు నిర్మాణాలు చేపడుతున్నారనికాలనీవాసులు ఫిర్యాదు చేశారని అన్నారు. హిందూ శ్మశాన వాటిక డంపు యార్డును స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పరిశీలించినట్లు తెలిపారు.ఇదే సమస్యపై మంత్రి శ్రీధర్ బాబుతో అధికారులతో కలిసి

హైడ్రా కమిషనర్ రంగనాథ్

సమస్య పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారని అన్నారు. హిందూ శ్మశాన వాటిక కోసం కేటాయించిన స్థలాన్ని కబ్జా చేస్తూ డంపింగ్ యార్డుగా మార్చేందుకు ప్రయత్నించడం సరికాదని అన్నారు. హిందూ శ్మశాన వాటికలో ఎట్టి పరిస్థితులలో డంపింగ్ యార్డుతో పాటు నిర్మాణాలు చేపట్టవద్దని అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి హైడ్రా కమిషనర్ రంగ నాథ్ సూచించారు. డంపింగ్ యార్డు కోసం కేవలం రెండెకరాల స్థలాన్ని మాత్రమే కేటాయించారని, దాదాపు 5 ఎకరాల్లో డంపింగ్ చేయడం సమంజసం కాదన్నారు. 24 రోజులుగా హిందూ శ్మశాన వాటికను రక్షించాలంటూ కాలనీవాసులు ఆందోళన చేస్తున్న విషయాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు తన దృష్టికి తీసుకు వచ్చారని అన్నారు. స్థానిక ప్రజలకు డంపింగ్ యార్డు మూలంగా ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నట్లు గుర్తించామని, సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో డీసీ శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దళిత రత్న అవార్డులు ప్రదానం

ఎమ్మెల్యే మర్రి చేతులమీదుగా దళిత రత్న అవార్డు అందుకుంటున్న బాల నరసింహ తదితరులు

నేరేడ్‌మెట్, ఏప్రిల్ : స్వాతంత్ర్య సమర యోధుల జయంతులు, వర్ధంతులు జరుపుకోవడం అభినందనీయమని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ కార్యాలయంలో వినాయకనగర్ డివిజన్‌కు చెందిన అరుణ్ జ్యోతి యూత్ అసోసియేషన్ సభ్యులు 35 సంవత్సరాలుగా అంబేద్కర్ గుట్టపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతులు వర్ధంతులను నిర్వహిస్తుండడం సంతోషకరమన్నారు. అందుకుగాను మంగళవారం అసోసియేషన్ సభ్యులను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వారికి దళిత రత్న అవార్డులను అందజేసి ఘనంగా సన్మానించారు. అవార్డు అందుకున్నవారిలో వెంకటేశ్వర్లు, పాకాల అశోక్, అరుణ్ జ్యోతి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు జె.బాల నరసింహ, ప్రధాన కార్యదర్శి అలూరు సాయి, మెంబర్లు పోచయ్య, నరసింహ, జె.నరసింహ తదితరులను ఘనంగా సన్మానించారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేక ఆరోపణలు

మల్కాజిగిరి, ఏప్రిల్ 8 : నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ పార్టీ పైన ఆరోపణలు చేస్తున్నారని మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్ అన్నారు. మంగళవారం ఆనంద్‌బాగ్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని కలిసి రూ. 29 కోట్లు, గ్రేటర్ కమిషనర్లు కలిసి రూ. 25 కోట్లు మంజూరు చేయాలని అంచనాలతో కూడిన వినతి పత్రాలను అందజేశారని అన్నారు. ఇప్పటికే అభివృద్ధి పనుల కోసం మల్కాజ్గిరి సర్కిల్ కు రూ. 9 కోట్లు, అల్వాల్ సర్కిల్ కు రూ. 13 కోట్లు మంజూరు చేశారని అన్నారు. ఎమ్మెల్యే మర్రి అభివృద్ధి పనులకు నిధులను మంజూరు చేయించి పనులు పూర్తి చేశారని అన్నారు. ప్రస్తుత బీజేపీ కార్పొరేటర్ శ్రవణ్ తన వల్లే అభివృద్ధి జరుగుతుందని ప్రజలను నమ్మించడానికి ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పొరేటర్ శ్రవణ్ వసూళ్లకు తెరతీసారని, ప్రజల నుంచి ఆరోపణలు వస్తున్నాయని అన్నారు. మల్కాజిగిరి డివిజన్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రతిసారి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని పిలవకుండా ప్రోటోకాల్‌ను అధికారులు ఉల్లంఘిస్తున్నారని అన్నారు. బలరాం నగర్ డివిజన్ లో కల్వర్టు నిర్మాణ పనులు బీఆర్ ఎస్ ప్రభుత్వంలోనే పూర్తి చేసామని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక కార్పొరేటర్ సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారని వీటన్నిటిని ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తుపాకుల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఆనంద్‌బాగ్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్

బీసీలపై కాంగ్రెది కపట ప్రేమ

జవహర్‌నగర్, ఏప్రిల్ 8: బీసీలపై కాంగ్రెది కపట ప్రేమేనని, కామారెడ్డి డిక్లరేషన్‌ను తుంగలో తొక్కి బీసీలతో ఆటలాడటం దుర్మార్గమని, బీసీ రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించకుండా అబద్దపు మాటలతో కాలం వెళ్ళదీస్తున్న కాంగ్రెస్‌ను ప్రజలు అడుగడుగునా అడ్డుకుంటారని ఓబీసీ మోర్చా మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌యాదవ్ దుయ్యబట్టారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ బీజేపీ కార్యాలయంలో 42శాతం బీసీ రిజర్వేషన్‌లతో పాటు ముస్లింలకు 10శాతం కలిపి బీసీలను 52శాతంగా చూపించడాన్ని వ్యతిరేకిస్తూ ఓబీసీ మోర్చా మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్‌యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 6గ్యారంటీలు... 66అబద్దాలుగా మిగిలిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జవహర్‌నగర్ వెస్ట్ అధ్యక్షుడు కమల్, ఈస్ట్ అధ్యక్షుడు జోగారావు, నాయకులు పుణ్యరాజు, లిఖితయాదవ్, బాబు, యాదగిరి యాదవ్, శ్రవణ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఓబీసీ మోర్చా మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌యాదవ్

నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు

మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 8: నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని రాంపల్లి కేజీఆర్ సంస్థల చైర్మన్ కె. గోవింద రెడ్డి,డైరెక్టర్ ప్రొఫెసర్ పి. వి. రమణారావు పేర్కొన్నారు.రాంపల్లిలోని కేజీఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్‌లో యశోదగ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో మంగళవారం క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించారు. యశోద హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్‌వైస్ ప్రెసిడెంట్ పి రామారావు, మానవ వనరుల అభివృద్ధి శాఖ హెడ్ హేమచందర్ బృందం ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేసి, ఆఫర్ లెటర్లుఅందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. విజయలక్ష్మి గారు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు కార్పొరేటర్ చేయూత

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 8: ఇటీవల గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూనగర్‌లో కరెంట్ షాక్‌తో ఇల్లు కాలిపోయి రోడ్డు పాలైన రాజు, బాలమణి దంపతులకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ మంగళవారం వారికి రూ. 10వేల ఆర్థిక సహాయం అందజేశారు. వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బాధితురాలికి ఆర్థిక సాయం అందిస్తున్న కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్

నేడు కలెక్టరేట్ ఎదుట ఆందోళన

శామీర్‌పేట,ఏప్రిల్8 : రెండు లక్షల రుణ మాఫీ,రైతు భరోసా పూర్తిస్థాయిలో, పంట బీమా పథకాన్ని అమలు చేయాలని తదితర డిమాండ్లతో బుధవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్టు ఆ సంఘం అధ్యక్షుడు జంగయ్య, ప్రధాన కార్యదర్శి నిమ్మల నర్సింహులు, కార్యనిర్వాహక నరేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈధర్నాకు రైతులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పీర్జాదిగూడ ఏప్రిల్ 8: చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు స్థానికుల కథనం ప్రకారం.... బోడుప్పల్ కలానగర్ కాలనీలో నివాసముంటున్న ఏర్పుల సాయి కిశోర్ (34)స్థానికంగా ఉన్న వీరారెడ్డి కాలనీలో జస్ట్‌ఫిట్ పేరుతో జిమ్ నిర్వహిస్తున్నాడు. అదే కాలనీలో ఉంటున్న చంటి, కిశోర్ స్నేహితులు. వీరిద్దరి మధ్య గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి.అయితే జరిగిన విషయంపై కక్ష పెంచుకున్న చంటి సోమవారం రాత్రి మరో ముగ్గురు స్నేహితులను తీసుకొని జిమ్ వద్దకు వెళ్లారు. జిమ్‌లో ఉన్న కిశోర్ గుర్తించి అక్కడ ఉన్న డంబుల్ తీసుకొని తలపై విచక్షణంగా దాడి చేసి వెంటనే అక్కడి నుంచి పారిపోయారు. ఈ ఘటనలో తీవ్ర గాయాలైన కిశోర్‌ను వెంటనే చికిత్స నిమిత్తం స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. దీంతో కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తులో భాగంగా నిందితుడు చంటిని అదుపులోకి తీసుకున్నట్లు సహకరించిన ముగ్గురు యువకులు పరారీలో ఉన్నట్లు సమాచారం. ఈ దాడికి వివాహేతరసంబంధం కారణమని సమాచారం.

వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

జవహర్‌నగర్, ఏప్రిల్ 8: దమ్మాయిగూడలో ఓ వ్యభిచార గృహంపై పోలీసులు దాడి చేశారు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి దమ్మాయిగూడ అంజనాద్రినగర్‌లో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో సైదయ్య కథనం ప్రకారం... అంజనాద్రినగర్‌లో గుట్టుచప్పుడు కాకుండా ఓ ఇంట్లో వ్యభిచారం నడిపిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు సబ్ ఇన్‌స్పెక్టర్ ఇద్రిస్ అలీ ఆధ్వర్యంలో జవహర్‌నగర్ పోలీసుల సాయంతో వ్యభిచార గృహంపై దాడి చేసి పట్టుకున్నారు. ఖాదర్ అలీముల్లా వెస్ట్ బెంగాల్, నేమారామ్ అలియాస్ రాజు పటేల్ రాజస్థాన్, రుబినా ఘూజి వెస్ట్ బెంగాల్ బాధితులను పోలీసులు పట్టుకున్నారు. గత కొంతకాలంగా వ్యభిచారం నడిపిస్తున్నట్లు బాధితులు ఒప్పుకున్నారు. వ్యభిచార గృహ నిర్వాహకుడు రెహాన్, ముగ్గురు బాధితులను అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేశారు. బాధితులను ప్రజ్వల హోంకి తరలించామని పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కలెక్టర్‌కు ఆహ్వానం

కీసర, ఏప్రిల్ 8: ఈనెల 24వ తేదీ నుంచి 27 వరకు జరిగే చీర్యాల్ లక్ష్మీనర్సింహ స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలంటూ కలెక్టర్ గౌతమ్, ల్యాండ్ రెవెన్యూ కార్యదర్శి నవీన్‌మిట్టల్‌ను మంగళవారం ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ గౌడ్ కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి

పంచాయతీ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న కార్మికులు

శామీర్‌పేట, ఏప్రిల్ 8 : వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని లాల్‌గడిమలక్ పేట్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ సిబ్బంది మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో పూట గడవడమే కష్టం ఉందనుకుంటే ఇప్పుడు జీతాలు ఇవ్వకుండా ఆపితే తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు.

పెండింగ్‌లో వేతన బకాయిలు వెంటనే చెల్లించకుంటే 12వ తేదీ తర్వాత పనులను నిలిపివేసి, పోరాటాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు సుధాకర్, రాజు, మహేశ్, శంకర్, హరికృష్ణ, సాయమ్మ, లావణ్య, కమలమ్మ, రాములమ్మ, దేవమ్మ, ప్రమీల, యాదమ్మ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

అంకుషాపూర్‌లో చలివేంద్రం కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి

ఘట్ కేసర్, ఏప్రిల్ 8: పేదలకు అండగా ఉండి ఆదుకున్న సీనియర్ జర్నలిస్ట్ పిట్టల నర్సింగరావు చిరస్మరణీయుడని మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు.ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అంకుషాపూర్ గ్రామంలో ముచుకుంద ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు చిలక గణేశ్ ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టు పిట్టల నర్సింగరావు జయంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థంగా మంగళవారం ఏర్పాటు చేసిన చలివేంద్రం కేంద్రాన్ని మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి చిన్నారులతో కలిసి ప్రారంభించి మజ్జిగ, జావను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పిట్టల వెంకటేశ్, కోకిల, గణేశ్, పిట్టల శివ, రాజు, ప్రియాంక, గణేశ్, మంగ, రమేశ్ ముదిరాజ్, నరసింహ చారి,పక్కీర,మహిళలు,వృద్ధులుపాల్గొన్నారు.

పింఛన్లు సక్రమంగా అందేలా చూడాలి

మేడ్చల్ కలెక్టరేట్, ఏప్రిల్ 8: చేయూత పింఛన్లను పరిశీలించి ఆప్‌డేట్ చేయాలని అదనపు కలెక్టర్ రాధికా గుప్తా పేర్కొన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధ్యక్షతన మంగళవారం పింఛన్లు, అంగన్‌వాడీ సెంటర్లు, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో అదనపు కలెక్టర్ సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేయూత పింఛన్లలో మరణించిన వారి పేర్లను తొలగిస్తూ స్పౌజ్‌కు పింఛను అందించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. మండలాల వారీగా కొన్ని నెలలుగా పంపిణీ రాకుండా బ్యాంకుల్లో, పోస్టాఫీసుల్లో పెండింగ్‌లో ఉన్న చేయూత పింఛన్లను పరిశీలించి అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. చేయూత పింఛన్‌దారుని ఖాతాలోకి జమ కాకుండా పెండింగ్‌లో ఉండడానికి కారణాలైన మరణ, వలస, ఆధార్ అప్‌డేట్ కేసులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. పలు మండలాలలో ఎక్కువగా పెండింగ్‌లో ఉన్న కేసులపై మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలన్నారు. సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చిన అప్లికేషన్లను వెంటనే పరిష్కరించాలని, మున్సిపల్ కమిషనర్లు తమ తమ పరిధిలో ఉన్న అంగన్‌వాడీ సెంటర్లను పరిశీలించి అవసరమైన మేరకు టాయిలెట్లు, తాగునీరు, విద్యుత్‌వంటి మౌలిక వసతులను కల్పించాలని అదనపు కలెక్టరు సూచించారు. ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌కు వాటర్ ఫిల్టర్లను పంపిణీ, మున్సిపాలిటీల్లో శిథిలావస్థలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను పునర్నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. మున్సిపల్ కమిషనర్లు తమ వద్ద ఉన్న జనరల్ ఫండ్స్ నుంచి ఎన్యూమరేటర్లుగా విధులు నిర్వహించిన అంగన్‌వాడీ టీచర్లకు వేతనాలు ఇవ్వాలని ఆదేశించారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశం

ఈ కార్యక్రమంలో జడ్పీసీఈవో కాంతమ్మ, డీఆర్డీఓ సాంబశివరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోసెస్, హౌసింగ్ ఈఈ రమణమూర్తి, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

పోషణ్ పక్వాడా పోస్టర్ ఆవిష్కరణ

కలెక్టరేట్‌లో మంగళవారం పోషణ్ పక్వాడా పోస్టర్‌ను జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అండగా ఉంటాం

రామంతాపూర్ ,ఏప్రిల్ 8 : పేద విద్యార్థులకు అండగా ఉంటామని సామాజిక సే వా కార్యకర్త గడ్డం రవికుమార్ స్పష్టం చేశా రు.మంగళవారం తన సేవా కార్యక్రమం లో భాగంగా రామంతాపూర్ చర్చి కాలనీలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ప్లేట్స్ ,టిఫిన్ బాక్సులను పంపిణీ చేశారు.

స్నేహకాలనీవాసుల ఆందోళన

కీసర, ఏప్రిల్ 8: కీసరలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వద్ద నిర్మిస్తున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. దమ్మాయిగూడ మున్సిపల్ నిధులతో డ్రైనేజీ పనులు చేపడుతూనే ఆ మురికినీటిని దవాఖాన ముందుభాగంలోని చెరువులోకి వదిలేందుకు పైప్‌లైన్లు వేయడంపై పక్కనే ఉన్న కాలనీవాసులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ చెరువును ఆనుకొని ప్రభుత్వ మండల పరిషత్ కార్యాలయం, స్నేహకాలనీలున్నాయి. బండపై ఉన్న ఆ చెరువులోకి దవాఖాన నుంచి వచ్చే వ్యర్థ నీటితో తీవ్ర దుర్గంధం రావడంతో దోమలు, ఈగలు పెరిగిపోయి కాలనీవాసులకు రోగాలు వచ్చే అవకాశం ఉందని ఆ కాలనీవాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సెప్టిక్ ట్యాంక్ నిర్మించి ఆ మురికినీటిని వాటిలోకి వదిలేయాలని స్నేహకాలనీవాసులు దవాఖాన మంగళవారం దవాఖాన ఎదుట ఆందోళనకు దిగారు. సంబంధిత అధికారులు మురికి నీటిని చెరువులోకి కలుపకుండా చూడాలని కోరుతున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

పీర్జాదిగూడ ఏప్రిల్ 8: చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... గత సంవత్సరం సెప్టెంబర్‌లో బోడుప్పల్‌కు చెందిన రితీశ్ అశోక్ అనారోగ్యంతో బాధపడుతున్నాడని వారు బంధువులమని చెప్పి చికిత్స కోసం గాంధీ దవాఖానలో చేర్పించారు. చికిత్స పొందుతూ అక్టోబర్ 3వ తేదీన మృతి చెందాడు. ఇప్పటివరకు ఎవరు రాకపోవడంతో దవాఖాన సిబ్బంది మంగళవారం మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు ఉంటే మేడిపల్లి పోలీసులను సంప్రదించాలని తెలిపారు.

కారును ఢీకొట్టిన స్వచ్ఛ ఆటోడ్రైవర్

స్వచ్ఛ ఆటోడ్రైవర్‌ను పక్కకు తీసుకు వెళ్తున్న స్థానికులు

దుండిగల్ : మద్యం సేవించిన స్వచ్ఛ ఆటో డ్రైవర్ ఎదురుగా వస్తున్న కారుని ఢీకొట్టాడు. ఈ ఘటన బాచుపల్లి తెలుగు విశ్వవిద్యాలయం హాస్టల్ ఎదుట ఉన్న వాటర్ ట్యాంకు వద్ద చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం..మంగళవారం సాయంత్రం స్వచ్ఛ ఆటో (టీఎస్ 08, యు హెచ్ 6182) బాచుపల్లి డబుల్ బెడ్ బెడ్ రూం ఇండ్ల సముదాయం నుంచి (వీఎన్ఆర్) విజ్ఞాన జ్యోతి కళాశాల వైపు వెళుతూ ఎదురుగా వస్తున్న కారును సైడ్ నుంచి ఢీ కొట్టాడు. ఘటనలో కారు ఒకపక్క దెబ్బతినగా ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు. అయితే వచ్చే ఆటో డ్రైవర్ మద్యం సేవించి ఉండడాన్ని గమనించిన స్థానికులు అతనిని కిందికి దింపి పరిశీలించగా, కనీసం తన పేరు చెప్పలేని స్థితిలో తూగుతుండడం చూసి మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం అవసరమా అని చర్చించుకున్నారు. అయితే మద్యం మత్తులో ఉన్న అతనికి ఏమైనా గాయాలు తగిలి ఉంటాయేమోనని భావించి ప్రమాదానికి గురైన కారులోనే చికిత్స కోసం వైద్యశాలకు తరలించారు.

కాంగ్రెస్ నాయకుడి అసభ్య ప్రవర్తన

కేపీహెచ్‌బీ కాలనీ : కాంగ్రెస్ యువ నాయకుడు గాదే శివచౌదరి.. మహిళా కాంగ్రెస్ నాయకులపై అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని.. పలువురు కాంగ్రెస్ నాయకులు పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేశ్ అనుచరుడుగా కొనసాగుతున్న శివచౌదరి.. సీనియర్ కాంగ్రెస్ నాయకురాలిపై అసత్య ఆరోపణలు చేయడంతో వివాదం మొదలైంది. సీనియర్ నాయకులు సమావేశం ఏర్పాటు చేసుకొని.. యువ నాయకుడు చేసిన పనిపై అభ్యంతరం వ్యక్తం చేశారు. రమేశ్ దృష్టికి సమస్యను తీసుకెళ్లి సస్పెండ్ చేయాలని కోరినట్లు తెలిసింది. గతంలో అసభ్యకరంగా ప్రవర్తించాడని, అక్రమ దందాలు నడుపుతున్నాడని, పార్టీకి నష్టం కలుగుతుందని ఫిర్యాదు చేశారని తెలిసింది. కాంగ్రెస్ నాయకుడు గోపాల్ చౌదరి, పలువురు సీనియర్ నాయకులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి.. చట్టరీత్యా చర్య లు తీసుకోవాలని కోరారు. సీఐ రాజశేఖర్ రెడ్డిని వివరణ కోరగా.. కాంగ్రెస్ నాయకుడు శివచౌదరిపై.